# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 8-1-2026 పేజీలు : 13




మేడారంలో జరుగుతున్న సౌకర్యాలు,అభివృద్ధి

## పనుల్లో వేగం పెంచాలి

- మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన
- మేడారంలో సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క

2



# కుక్కలు బాభోయ్..

వరంగల్, జనవరి 7 : పట్టణంలో పిచ్చి కుక్కలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రోడ్డుపై వెళ్తున్న వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కుక్కల భయాలని రోడ్డుపైకి రావాలంటే జనాలు భయాందోళన చెందుతున్నారు.పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో అభివృద్ధి పనుల పరిశీలన

అమ్మవారి కి ప్రత్యేక పూజలు

చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





7

ఆరు గ్యారెంటీలు 420 హామీలు

ఎక్కడ.. అభివృద్ధికి ఆమడ దూరం నర్సంపేట

# పెండింగ్ డిఏలు విడుదల చేయకపోతే ఉద్యమ బాట తప్పదు

**పిఆర్‌టియు మండల అధ్యక్షులు బిల్ల రఘునాథరెడ్డి**




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**

పెండింగ్ డిఏలు విడుదల చేయకపోతే ఉద్యమ బాట తప్పదని పిఆర్‌టియు మండల అధ్యక్షులు బిల్ల రఘునాథరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమారస్వామి రాష్ట్ర బాధ్యులు ,సతీష్ చంద్రమౌళి ,పాశం బాబు ,మండల ప్రధాన కార్యదర్శి యుగంధర్ లు ముఖ్యఅతిథులు గా పాల్గొనగా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఆరు డిఎ ల నుండి తక్షణం మూడు విడుదల చేయకపోతే పి ఆర్ టి యు ఉద్యమ కార్యచరణకు ముందుకు వస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చిన్నచూపు చూడడం వల్ల ఎన్నికల్లో ఫలితం అనుభవించారని మరి ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంబించినట్లయితే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని. కనుక న్యాయపరంగా రావాల్సినటువంటి డిఎ లు విడుదల చేసి త్వరలో పిఆర్ సి అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జలంధర్ రాజేందర్,భరత్,రజిత ,సీతామాలక్ష్మితిరుపతి, ప్రవంతి, జ్యోతి, విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలోనే మహిళలకు ప్రత్యేక గుర్తింపు

**- బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ - బుద్ధారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**

ప్రజా పాలనలోనే మహిళలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ అన్నారు. బుధవారం బుద్ధారం గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసారు. బుద్ధారం సర్పంచ్ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళలకు గ్రామ సర్పంచ్ విడిదినేని శ్రీలత చీరలను పంపిణీ చేశారు కాగా గ్రామంలో 900 మంది డ్వాక్రా గ్రూపుల్లో ఉన్న మహిళలకు గతంలోనే చీరలను పంపిణీ చేయగా ఇప్పుడు డ్వాక్రా గ్రూపుల్లో లేని 350 మంది మహిళలకు సర్పంచ్ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా వివిధ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నట్లు అందులో భాగంగానే సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఆర్టీసీకి అద్దె బస్సులను ఇవ్వడం అదేవిధంగా పెట్రోల్ పంపులు నిర్వహణ వంటివి డ్వాక్రా మహిళ గ్రూపుల ద్వారా ఏర్పాటు చేయించి తద్వారా మహిళా సాధికారత కొరకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు సర్పంచి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గణపురం మండల ఇన్చార్జి ఏపిఎం ఎండి ఇమామ్ వివో ఏలు విజయేందర్ అరుణ కవిత పద్మ వివో అధ్యక్షురాలు జరీనా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో జరుగుతున్న సౌకర్యాలు,అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**- మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన**

**- మేడారంలో సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు జిల్లాలోని మేడారం జాతర సమీపిస్తుండటంతో మేడారంలో జరుగుతున్న అభివృద్ధి,సౌకర్యాల పనుల్లో వేగం పెంచాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. బుధవారం తాడ్వాయి మండలం మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కాన్,ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రాలతో కలిసి మేడారం మ్యూజియం, చిలుకలగుట్ట, ఊరట్టం కాజ్ వే,జంపన్నవాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..శుక్రవారం లోపు ఆర్చ్ పిల్లర్లు, సంబంధిత నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మేడారంలో సభ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు మొక్కుల కోసం వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా దర్శనాలు కల్పించాలని,ప్రతి పనిని గడువులోగా పూర్తిచేయాలని అధికారులు ఆదేశించారు. మేడారం జాతరను విజయ వంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, ప్రతి శాఖ బాధ్యతగా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు.భక్తుల భద్రత, సౌకర్యాలే ప్రధాన లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాల బలోపేతం

**సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ధర్మ రావు పేట గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్**

**ఘనంగా అక్షరాభ్యాసం విహెచ్ ఎన్ డి కార్యక్రమం**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**



ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ధర్మారావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ అన్నా రు. బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం వీ హెచ్ ఎన్ డి కార్యక్రమాన్ని సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నారులకు అక్షరా భ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిలిపరపు సాయిలు, సదానందం,బొల్లం రాజమొగిలి,పూరటి శివ,గడ్డం వెంకటేశ్వరు మద్దె దేవేందర్ అంగన్వాడి టీచర్లు చందా ప్రసన్న లతో పాటు ఏఎన్ఎం లుఅశ వర్కర్లు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో కళాజాత

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**



సైబర్ నేరాలకు గురికాకుండా ఉండేందుకుగాను ప్రజలను అప్రమత్తం చేస్తూ బుధవారం ధర్మారావు పేట గ్రామంల్లో కళాజాత నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహనతో పాటు సైబర్ నేరాల బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కళాజాతాలో వివరించారు. నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సౌజన్యంతో ఎఫ్ఎల్సి కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ సారధ్యంలో జాగృతి ఫౌండేషన్ విజయవాడ వారి కళాజాత బృందాల ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వచ్చి లాటరీ తగిలింది, బంపర్ ఆఫర్ వచ్చింది, మీ అకౌంట్ లో అమౌంట్ జమ చేస్తాం అని మాయ మాటలు చెప్పి అకౌంట్ నెంబర్, పాన్ కార్డు నెంబర్, ఆధార్ నెంబర్, లాంటివి అడిగితే ఎట్టి పరిస్థితులలోనూ తెలియజేయవద్దని కళాజాతలో వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు పేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ మరియు గ్రామస్తులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రాజేందర్ రెడ్డి బ్యాంకు అధికారులు కళాకారులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి**

**రాయపర్తి,జనవరి 7 ప్రజాజ్యోతి**



పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలను తప్పకుండా వేయించుకోవాలని మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి అన్నారు. బుధ వారం మహబూబ్నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 0నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీచేశారు. కార్యక్రమంలోసర్పంచ్,ఉపసర్పంచ్ లను ఏఎన్ఎం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చేన్నబోయిన రవి,ఇల్లందుల భగవాన్, మైనుద్దీన్, ఏఎన్ఎం శోభారాణి, ఆశా వర్కర్ జక్కుల స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** రైతులకు యూరియా సరఫరాలో పారదర్శకత, సౌలభ్యం, సమయపాలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా జిల్లాలో యూరియా పంపిణీ ప్రక్రియ విజయవంతంగా, ఎలాంటి అంతరాయాలు లేకుండా కొనసాగుతోందని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 1,40,737 యూరియా సంచులు బుక్ చేయబడగా, వాటిలో 1,15,633 సంచులను రైతులు కేవలం 15 రోజుల వ్యవధిలోనే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇది రైతులు యాప్‌ను విశ్వసిస్తూ విస్తృతంగా వినియోగిస్తున్నారనే విషయాన్ని స్పష్టంగా సూచిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం బుకింగ్ కోసం జిల్లాలో ప్రస్తుతం 28,914 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా మార్క్‌ఫెడ్‌కు 20,666 యూరియా సంచులకు ఇండెంట్ ఇవ్వడం జరిగిందని, ఇవి రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు చేరనున్నాయన్నారు. వరుసగా రేక్స్ రావడం జరుగుతున్నందున జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. రైతులకు ఎలాంటి కొరత లేకుండా అవసరమైనంత యూరియా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు అవసరానికి అనుగుణంగా యూరియా లభ్యత క్యూలు, గందరగోళం లేకుండా సులభమైన కొనుగోలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడం, పారదర్శకమైన, రైతు అనుకూల వ్యవస్థ అమలులోకి వచ్చాయని కలెక్టర్ వివరించారు.

యాప్ ద్వారా యూరియా పంపిణీ సులువుగా, సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం యూరియా లభ్యత, సరఫరా, విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు అందరూ యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, నామినేషన్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల అధికారుల విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సంసిద్ధత, వార్డు వారీ ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పోలింగ్ స్టేషన్ల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బంది నియామకం, లాజిస్టిక్స్, భద్రతా చర్యలు మరియు ఎన్నికల నియమావళి అమలు వంటి అంశాలపై విపులంగా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్, జనగాం, మున్సిపల్ కమిషనర్, ఘనపూర్ స్టేషన్, డి.టి.సి.పి.ఓ, ఏవో (కలెక్టరేట్), ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సమీపిస్తున్న ఇసుక లారీలను ఆపని మంత్రి సీతక్క

## బీజేపీ నాయకుడు జాడి రామరాజు నేత



**కన్నాయిగూడెం, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మహా కుంభమేళ, గిరిజన ఆరాధ్య దైవం శ్రీ మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర సమీపిస్తున్నా భక్తుల రాకపోకలకు ఆటకం కలగకుండా స్థానిక మంత్రి సీతక్క ఇసుక లారీలను ఆపకుండా భక్తుల ప్రాణాలతో చెలగాటం అందుతుందని ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ సాధన సమితి వ్యవస్థాపకుడు, బీజేపీ నాయకుడు డా జాడి రామరాజు నేత సంచలన వ్యాఖ్యలు చేశారు. నాడు ప్రతిపక్ష నాయకురాలుగా ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించిన వీడియోను మీడియాకు చూపుతూ ..నేడు ఎందుకు ఇసుక లారీలను ఆపలేదంటూ మంత్రిని ఎద్దేవా చేశారు . పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా ఉంటూ మేడారం జాతర ను అడ్డుపెట్టుకొని అడ్వాటిజింగ్ లో దూసుకెళ్లాడానికి ప్రయత్నం చేయడం తప్ప మేడారం జాతర కు వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించడం లేదంటూ విమర్శించారు. భక్తులు ఇబ్బందులు పడుతున్నా ఇసుక లారీల ను ఎందుకు బంద్ పెట్టించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మేడారం జాతరకు వచ్చిపోయే భక్తులు ఇబ్బందులు పడుతున్నా ములుగు ఎమ్మెల్యే, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి గా ఉండి ఎందుకు ఇసుక లారీలను బంద్ చేయడం లేదో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై కాని ఏజెన్సీ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉన్నట్టు నటించడం క ఇప్పటికైనా ఏటూరునాగారం మంగపేట తాడ్వాయి కన్నాయిగూడెం కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే మాట్లాడిన వారిపై కేసులు పెట్టించి ఇబ్బందులు చెయ్యడం మానుకోవాలని అన్నారు. ములుగు బస్సు డిపో పనులు ఎందుకు జరుగుతున్నాయో ఏటూరునాగారం బస్సు డిపో పనులు ఎందుకు జరగడం లేదో మంత్రిని ప్రజలు నిలదియ్యాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై అభిమానం ఉంటే కొండాయి బ్రిడ్జి పూర్తి చేసి మేడారం జాతరకు వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం కల్పించాలి. ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని రామరాజు అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,జనవరి 7. ప్రజాజ్యోతి**

బోర్లగూడెం సబ్ స్టేషన్లో కొత్తగా 11కేవీ బ్రేకర్ అమర్చడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.దీని వల్ల ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఈసబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**పర్వతగిరి, జనవరి 07 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండలం అన్నారం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి మాల ధారణ చేసుకున్న 25 మంది స్వాములు శబరిమలై యాత్రకు బయలుదేరారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఇరుముడులు కట్టుకొని పూజలు నిర్వహించారు. బంధువులతో గుడి ప్రాంగణమంతా కిటకిటలాడింది.ఈ సందర్భంగా మాల ధారణ చేసిన స్వాములు అందరూ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్వాములు మరియు గ్రామము వచ్చిన బంధువులందరికీ వడ్డించారు. గ్రామం సుబిశిక్షంగా ఉండాలంటూ ప్రార్ధన చేసి శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బాల్య కాంతయ్య, మాల ధారణ స్వాములు బాల్య పృధ్వి, తాడికొండ ఏకాంబరం, కేదారి, రాజు,మణికంఠ, దయా కర్, యాకయ్య, అఖిల్, రాజు, మహేందర్ తదితరులు బయలుదేరారు.

# క్రీడాజ్యోతి ర్యాలీని జయప్రదం చేయండి

## జిల్లా యువజన క్రీడల అధికారి : కే. కోదండరాములు

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోతున్న సీఎం కప్ 2026 లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎక్కువ మంది క్రీడా కారులు పాల్గొనుట కోసం రాష్ట్ర ప్రభుత్వం క్రీడాజ్యోతి ర్యాలీని నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా రేపు శుక్రవారం (ఈనెల 09న) ఉ.10గంటలకు నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించబడుతుందని, ఈ క్రీడాజ్యోతి ర్యాలీలో జిల్లాలోని క్రీడాకారులు, యువత, క్రీడా సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాజ్యోతి ర్యాలీని జయప్రదం చేయాలని జనగామ జిల్లా జిల్లా యువజన క్రీడల అధికారి కే. కోదండరాములు కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 07 (ప్రజాజ్యోతి) :**




ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ మందిరం లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు, 2 బీహెచ్ గృహాలు, భూ భారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి మాడ వీధులు, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై సమీక్షస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సమీక్ష సమావేశం లో ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి,కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ పిడి విపి.గౌతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ పనులు, బతుకమ్మ కుంట తుది అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ ఆఫీస్ భవన నిర్మాణ పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను ఆయన సమగ్రంగా సమీక్షించారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనుల తుది దశను పరిశీలించి, పరిసరాల సుందరీకరణ, ప్రజలకు అనుకూలమైన సౌకర్యాల కల్పనపై సూచనలు చేశారు. అభివృద్ధి పనులు ప్రజల వినియోగానికి అనువుగా, దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ప్రజల కోసం చేపట్టే మౌలిక వసతుల పనులు నాణ్యతతో పాటు సమయపాలనతో పూర్తి కావాలని ఎలాంటి లోపాలు లేకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనగాం మున్సిపల్ కమిషనర్, లేబర్ ఆఫీసర్, మున్సిపల్ శాఖ డిఈ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# మేడారం అమ్మవార్లకు దర్శించుకున్న బిఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క- సారలమ్మ తల్లులను బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్పీ)తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు ప్రత్యేక పూజలు చేసి మొక్కులను అప్పగించారు.బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజ శేఖర్ వర్మ ఆధ్వర్యంలో మేడారం వచ్చి అక్కడ జరిగే అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మేడారంలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం



లేకుండా అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేలా చూడాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ను, ములుగు డిఎస్పీ రవీందర్ ను కలిసి కోరారు.మేడారం జాతర సాంప్రదాయం ఉట్టి పడేలా ఇక్కడి కట్టడాల నిర్మాణం ఉందని తెలిపారు.మేడారం జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల సౌకర్యార్థం మినీ వాటర్ ట్యాంక్ లు,పబ్లిక్ టాయిలెట్స్ అధికంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జోనల్ ఇంచార్జి వైనాల కార్తీక్, ములుగు జిల్లా నాయకులు పసులాది ముకేష్,కోయిల అజయ్,కాకి వేణు,కలువల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.

**వర్ధన్నపేట జనవరి 7, ప్రజాజ్యోతి** వర్ధన్నపేట మండలం, కడారి గూడెం గ్రామానికి చెందిన పింగిళి తిరుపతి రెడ్డి, తండ్రి కొండారెడ్డి, వృత్తి ప్రైవేట్ ఉద్యోగం, ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.మృతుడు తిరుపతి రెడ్డి 38 సంవత్సరాల క్రితం మొదటి వివాహం చేసుకోగా, ఆ వివాహం ద్వారా ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. అనంతరం రెండవ వివాహం చేసుకున్న ఆయనకు ఒక కుమారుడు ఉన్నాడు. కొంతకాలంగా కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు.గ్రామంలో ఉన్న సుమారు ఎనిమిది (8) గుంటల భూమి మరియు ఇల్లు మొదటి భార్య ద్వారా పుట్టిన కుమార్తెల పేరున రాసివ్వడంతో, ఆస్తి విషయంలో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అత్త, కూతుళ్లతో



సంబంధాలు లేకపోవడం, ఆస్తి తనకు లేదా తన కుటుంబానికి దక్కకపోవడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యాడని భార్య ఆరోపించారు.ఈ క్రమంలో జనవరి 6 రోజున మధ్యాహ్నం 1 గంట సమయంలో డ్యూటీకి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన తిరుపతి రెడ్డి తిరిగి రాలేదు. అనంతరం ఏడవ తారీఖు బుధవారం తెల్లవారుజామున సుమారు 7 గంటల సమయంలో, గ్రామానికి చెందిన కుందురు మహేందర్ రెడ్డి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు గ్రామానికి చేరుకున్నారు. అప్పటికే తిరుపతి రెడ్డి గుర్తు తెలియని పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తెలిసింది.ఆస్తి వివాదం, కుటుంబ విభేదాల వల్ల ఏర్పడిన మానసిక వేదనతోనే ఆయన ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష పై హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐడిఓసి)లోని సమావేశ హాల్ లో బుధవారం వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇందిరమ్మ ఇళ్ల పురోగతి మీద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా ముందంజలో ఉందని మంజూరు అయిన ఇళ్లను త్వరగా గ్రౌండింగ్ చేయడం వల్ల రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని మంత్రికి తెలిపారు. జిల్లాలో రెండు విడతల్లో 5834 ఇళ్ళు మంజూరు కాగా ఇప్పటివరకు 5206 ఇళ్ళు నిర్మాణ దశ లో ఉండగా 52 ఇళ్ళు పూర్తి అయ్యాయని, 4499 మంది లబ్ధిదారులకు వివిధ దశల వారీగా డబ్బులు పడ్డాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో జిల్లా పురోగతి సాధిస్తున్న తీరుపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



### ఇల్లంద కాకతీయ పాఠశాలలో

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

**పాఠశాల కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాసులు**

**వర్ధన్నపేట, జనవరి 07, ప్రజా జ్యోతి**




వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో రామ్ సాయి జ్ఞాపకార్థం 3వ ఇంటర్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు ఈనెల 9వ తేదీ శుక్రవారం రోజున నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాసులు తెలిపారు.సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా వారి ఆధ్వర్యంలో కాకతీయ పాఠశాల వేదికగా నిర్వహిస్తున్న మన్నారు. ఈ పోటీలలో దాదాపు 800 మంది విద్యార్థులు,30 మందికి పైగా కరాటే మాస్టర్స్ పాల్గొననున్నారు. వీరందరికీ పాఠశాల తరపున భోజన వసతి కూడా ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాభిమానులు, పోషకులు, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని గొడిశాల శ్రీనివాసులు తెలియజేశారు.

# బుచ్చిరెడ్డిపల్లి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**చదువుతోపాటు సంస్కృతిని నేర్చుకోవాలి : సర్పంచ్ భూక్య భద్రమ్మ**

**నల్లబెల్లి, జనవరి 7( ప్రజాజ్యోతి):**




పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని అలవర్చుకోవాలని బుచ్చిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ భూక్య భద్రమ్మ ఆకాంక్షించారు. బుధవారం మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సంక్రాంతి సంబరాలను ముందస్తుగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్, విద్యార్థులతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.పాఠశాల అభివృద్ధికి, అక్కడ ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో రాణిస్తూనే, పండుగల సాంప్రదాయాల విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలకు మరో అవకాశం

**దరఖాస్తుకు ప్రభుత్వం వెసులుబాటు**

**సద్వినియోగం చేసుకోవాలి : వైనాల అశోక్**

**నల్లబెల్లి, జనవరి 7( ప్రజా జ్యోతి):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. గతంలో వివిధ కారణాల వల్ల దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు, సాంకేతిక లోపాలతో లబ్ధి పొందని వారికి ఇది శుభవార్త. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనలతో ఈ దరఖాస్తు ప్రక్రియను పునఃప్రారంభించారు. ఈ మేరకు ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేకంగా 'ప్రజా పాలన' అధికారులను ప్రభుత్వం నియమించింది. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారు, పాత దరఖాస్తుల్లో తప్పులు దొర్లిన వారు ఇప్పుడు నేరుగా సంబంధిత అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు.నల్లబెల్లి మండలంలోని అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ కోరారు. అర్హత ఉండి పథకాలు అందని వారు వెంటనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు.

### అంగన్వాడీ సెంటర్లో యునిఫాం,పోషక పదార్థాలు అందజేసిన

# రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లో జరిగిన వివిధ కార్యక్రమాలకు హాజరైన గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి అంగన్వాడి సెంటర్ లోనీ గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నా పోషక ఆహారం అయినటువంటి ఎగ్స్ ను గర్భిణీస్రీలకు అందచేయడం జరిగింది అదే విధంగా అంగన్వాడీ పాఠశాల బాలబాలికలకు ప్రభుత్వంచేత పంపిణీ చేయబడిన యూనిఫామ్ పంపిణి చేయబడింది ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులునూనె అనూష అనిల్,దొంతమల భీమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్,అంగన్వాడీ టీచర్లు ఆకారపు శశిరేఖ, వేద చంద్రకళ,



గారె కవిత,మరియు ఆశావర్కర్లు తతితరులు పాల్గొన్నారు.

## టెండర్ ద్వార శ్రీ సోమేశ్వర దేవాలయానికి 3,38,000 ఆదాయం

**పాలకుర్తి జనవరి 07/ ప్రజా జ్యోతి /**
మండలంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మనరసింహ స్వామి దేవాలయం లో అభిషేకము పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేసుకొనుటకు టెండర్ డ్రా ద్వారా రూ.3,38,000 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో భాగం లక్ష్మ ప్రసన్న తెలిపారు. బుధవారం ఆలయంలోని కల్యాణమండపంలో సీల్డ్ టెండర్, డ్రా ద్వారా నిర్వహిం చారు. ఆలయంలోఅభిషేకము పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు 38మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా, నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ డ్రా తీయడం జరిగినది. మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత కు డ్రా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి వేదావతి, సర్పంచ్ కమ్మగాని



విజయ, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది,టెండర్ దారులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా 3 వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలకు గణిత లాంగ్వే

**కన్నాయిగుడెం జనవరి 07 (ప్రజాజ్యోతి ):**
దేశ వ్యాప్తంగా 3 వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలు గణిత , లాంగ్వేజ్ లలో తెలుసుకొనుటకు (సమగ్ర అభివృద్ధి కోసం జ్ఞాన పనితీరు అంచనా, సమీక్ష , విశ్లేషణ) వారు ఫిబ్రవరి26 ,2026న ఎగ్జామినేషన్ పెట్టాలనుకుంటున్నారు. దీనికి సంబంధించిన మీటింగ్ ను గత నెలలో కాంప్లెక్స్ మీటింగ్ లో టీచర్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది .దానిలో భాగంగా మూడవ తరగతి పిల్లలకు(ఫంక్షనల్ లైఫ్ స్కిల్స్) పై పర్యవేక్షణకు మండల రిసోర్స్ పర్సన్ తో కలిసి ,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎమ్.వేణుగోపాల్ ,మండల విద్యా శాఖ అధికారి వి.సాంబశివరావు ఎంపీపీ ఎస్ సింగారం పాఠశాలల ను



సందర్శచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ పాల్గొనడం జరిగింది.

## జనవరి 9న నర్సంపేటలో జరిగే లంబాడి సర్పంచ్,ఉపసర్పంచ్ల సన్మాన సభను జయప్రదం చేయండి

### తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నర్సంపేట జనవరి 7 (ప్రజా జ్యోతి) :**
ఈనెల 9న నర్సంపేటలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో నర్సంపేట నియోజకవర్గం లోని 6 మండలాలకు చెందిన లంబాడి గిరిజన సర్పంచ్ ఉప సర్పంచ్ ల ను లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించబోతున్నాం కావున తప్పకుండా మా యొక్క సన్మానాన్ని స్వీకరిస్తారని ఆశిస్తూ జై లంబాడి జై గోరుమాటి జై సేవాలాల్ జై మేరాయాడి జై దండియాడి ఆశీస్సులు మీకు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్న 1997 జూలై 1నలంబాడి హక్కుల పోరాట సమితి ఏర్పడడానికి ముఖ్య కారణం మన తండాలో మన రాజ్యం మేమెంత మందిమో మాకంతలి వాటా 500 జనాభా గలిగిన లంబాడి తండాలను,గూడాలను



గ్రామపంచాయతీలుగా గుర్తించాలని లంబాడీల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం లక్ష్యంతో లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంలో భాగస్వామ్యం అవుతుంది అందుకని లంబాడీల ఐక్యత వర్ధిల్లాలి సేవాలాల్ వారసులమైన మనం ఒక తాటిపైకి వచ్చి ఐక్యతను చాటాలని పిలుపునిస్తున్నాను... ఈ కార్యక్రమంలో భూక్య జగన్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జాటోత్ భీమ్లా నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు వెంకన్న నాయక్,మురళి నాయక్, బండ రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేత

### కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 07 (ప్రజాజ్యోతి) :**
ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలపడానికి తమ వద్దకు వచ్చే వారిని బొకే లకు బదులు పేద విద్యార్థులకు వినియోగం అయ్యే వస్తువులను తేవాలిసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఇచ్చిన సూచన మేరకు అధికారులు, ఇతరులు తెచ్చిన బ్లాంకెట్ లను మంగళవారం స్టేషన్ ఘనపూర్ లోని ప్రభుత్వ బాలుర, బాలికల బీసీ హాస్టల్ విద్యార్థులకు అధికారులు అందించారు. చలి విపరీతంగా ఉన్న ఈ పరిస్థితిలో తమకు బ్లాంట్ లను పంపడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ, సంక్షమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ రాయిని యాకన్న

**రాయపర్తి జనవరి 7 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన



రామారపు యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గ్రామ సర్పంచ్ రాయిని యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు రామిరెడ్డి బుధవారం కలిసి మృతుడి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పెండ్లి రవీందర్, గ్రామ నాయకులు రాములు, గుండె మోహన్ బాబు, నరేష్, రమేష్, బాబు, పెండ్లి అనిల్ ,యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగపురి విజయ్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథలయం అభివృద్ధి చేస్తా

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 7,** మండలంలోని గ్రంథలయాన్ని



అభివృద్ధి చేస్తానని జిల్లా గ్రంధాలయాలు శాఖ చైర్మన్ కోట రాజు బాబు అన్నారు. గ్రంథలయాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రంథలయానికి కావలసిన వసతులు పాఠ్యపుస్తకాలు దినపత్రికలు పాఠకులకు అవసరమగు పుస్తకాలను వాటి గురించి అడిగి తెలుసుకున్నారు నిరుద్యోగులు యువకులు విద్యార్థిని విద్యార్థులు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞావంతులకు కావాలని ఆయన కోరారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సహకారంతో గ్రంథలయానికి భవన మంజూరు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి దొడ్డి కిష్టయ్య గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ , గ్రామపంచాయతీ 4 వార్డ్ మెంబర్ తౌటం నవీన్ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఐత భగవాన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఐత దాస్ కుమారుడు అయిన ఐత భగవాన్ అనారోగ్యం కారణంగా బుధవారం స్వర్గస్తులయ్యారు అనే సమాచారం మేరకుమేరకు రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ ,మాజీ ఉపసర్పంచ్ మహమూద్ ,సీనియర్ నాయకులు గారే ఉప్పల స్వామి, మహ్మద్ హుస్సేన్, మహ్మద్ గౌస్ ఖాన్, చేగొండ ప్రశాంత్, మహ్మద్ షకీల్,గారే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**వర్ధన్నపేట జనవరి 7, ప్రజా జ్యోతి :** వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజారెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ స్థానంలో విజయం సాధించిదని, మునిసిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజా పాలనతో ప్రజలకు సంక్షమ పథకాలు, అభివృద్ధి



పనులు చేపడుతుందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కేంద్రంలోని బిజెపి గాంధీజీని అవమానిస్తుందని పేర్కొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలి

**ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎస్ టీ యు**

**టెట్ రద్దుకై జాతీయ స్థాయిలో పోరాటం.**

**స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవి వీరభద్రం**

**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలని కన్నాయి గూడెం మండల కేంద్రంలో స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో స్టేట్




టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవి వీరభద్రం మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న ఢిల్లీ పార్లమెంట్ ముందు ఏ ఐ ఎస్ టి ఆఫ్, స్టేట్ టీచర్స్ యూనియన్ నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమశీ లో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అని పిలుపునిచ్చారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు అయ్యేంతవరకు స్టేట్ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయుల పక్షన పోరాటం చేస్తుందని అన్నారు. విద్యా హక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేండ్లలో టెట్ పాస్ కావాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వాసం సాంబశివరావు పాల్గొని స్టేట్ టీచర్స్ యూనియన్ వాల్ క్యాలెండర్, టేబుల్ స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కులకై, విద్యారంగ పరిరక్షణకై పోరాటం చేస్తున్న మొట్టమొదటి మాతృ సంఘశీ స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. ఉపాధ్యాయులు వృత్తికి నిబద్ధులై ఉండాలని, విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంపొందించేందుకు పాఠశాలల లో మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియ కొనసాగాలని అన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ప్రశాంతి, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు నరిగే రమేష్, ప్రధాన కార్యదర్శి కందుకూరి రాజు, మహిళా అధ్యక్షురాలు సుమలత దేవి , ఉపాధ్యక్షులు ఏలియా, జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్ , మండల అసోసియేట్ అధ్యక్షులు బి వెంకన్న . ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేటి ఎల్లమ్మ తల్లి ఆదాయం ప్రజల సమక్షంలో లెక్కలు తెలపాలి

**బిజెపి మండల శాఖ**

**పాలకుర్తి జనవరి 07/ ప్రజా జ్యోతి /** మండలంలోని బొమ్మెర గ్రామ శివారులో ని ఆలేటి ఎల్లమ్మ తల్లి ని భాజపా మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ,మండల నాయ కులు,కార్యకర్తలు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం మారం రవి కుమార్ మాట్లాడుతూ



అత్యంత మహిమగల శ్రీ ఆలేటి ఎల్లవ్వ జాతర సంక్రాంతి పండగకి జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఎల్లమ్మ తల్లి జాతరకు జిల్లాలోని, వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం జాతరకు వచ్చే ఆదాయం ను సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజల సమక్షంలో లావాదేవులు తెలపాలని కోరారు. జాతరకు వచ్చే ఆదాయమును కొంతమంది నాయకులు ఆదాయమును తెలుపకుండా పక్కదారి పట్టిస్తున్నారని, ఈ సంవత్సరం నిర్వహించే జాతరలో వచ్చే ఆదాయమును ప్రజల మధ్యన తెలుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు దేవసాని కృపా కర్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, జిల్లా నాయకులు మచ్చ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**గుండ్లపహాడ్ హెచ్ఎం ఉషశ్రీ**

**నూతన ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**



**నల్లబెల్లి, జనవరి 7( ప్రజా జ్యోతి ):** గ్రామంతో పాటు పాఠశాల సమగ్ర అభివృద్ధికి నూతన ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృషి చేయాలని గుండ్లపహాడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ కోరారు. బుధవారం నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ( యు పి ఎస్ ) ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఖర్దూరి అనిత, ఉపసర్పంచ్ ఊరటి మౌనికతో పాటు వార్డు సభ్యులను పాఠశాల తరపున గౌరవపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు వారు అంకితభావంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యావ్యవస్థ బలోపేతం కావడంలో స్థానిక నాయకుల మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ నూతన పాలకవర్గం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, కారోబార్ రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో నూతన ఉత్సాహాన్ని నింపిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన ఏసిపి నర్సయ్య**

**రాయపర్తి జనవరి 7 ప్రజా జ్యోతి :**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపూర్ గ్రామంలో ఈనెల 5 న గ్రామానికి చెందిన కొండ వీరస్వామి గ్రామ శివారు లోని నల్లకుంట మడుగు వద్ద హత్యకు గురైయ్యాడు. కాగా వీరస్వామినీ హత్య చేసిన నిందితున్ని బుధవారం వర్ధన్నపేట ఏసీపీ అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు కొండ వెంకన్న తన అన్న అయిన కొండ వీరస్వామితో గత 30 సంవత్సరాలుగా వ్యవసాయ భూమి ఇంటి స్థలాల విషయంలో గొడవలు ఉండేవని తెలిపారు. గొడవలను మనసులో పెట్టుకొని నిందితుడు కొండ వెంకన్న తన అన్న అయినా కొండ వీరస్వామి ని నల్లకుంట చెరువు శిఖం గుండ్ల బండ సమీపంలోని నీటి మడుగులో చేపలు పడుతుండగా ఇదే అదునుగా భావించి ప్రకనే ఉన్న పారా తో తల,కుడి భుజం,ఛాతీ పైన బలంగా కొట్టి పారిపోయాడు. మృతుని కుమారుడు కొండ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన వర్ధన్నపేట సిఐ శ్రీనివాస రావు, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడు కొండ వెంకన్న ను బుధవారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ లో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు.నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ రాజేందర్ ను సిబ్బందిని ఏసిపి నర్సయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్,కానిస్టేబుల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఎక్కడ..అభివృద్ధికి ఆమడ దూరం నర్సంపేట



**నర్సంపేట జనవరి 07 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డుల బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత ఉనర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..నర్సంపేట మున్సిపాలిటీని మెడికల్ కాలేజీతో హెల్త్ హబ్ గా,ఎడ్యుకేషన్ హబ్ మార్చాను నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు శాంతిని, సంక్షమాన్ని, అభివృద్ధిని కోరుకుంటున్నారు.50 కోట్లతో నర్సంపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి జీవోలు తీసుకువచ్చిన వాటిని చెల్లని జీవోలు అని ప్రచారం చేసి నేడు కమిషన్లు వచ్చే కాంట్రాక్టు పనులు మాత్రమే చేస్తున్నారు..మున్సిపాలిటీ అభివృద్ధిపై నేను తెచ్చిన నిధులను కోర్టుల్లో ఆపిన దొంగలు ఇవ్వాలా కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారు.అధికారంలో ఉన్న వారే అభివృద్ధి ఎక్కడ అని అడుగుతున్నారు రెండు సంవత్సరాలల్లో మీరు చేసిన అభివృద్ధి ఎక్కడున్నదో చెప్పగలరా.6 గ్యారంటీలు 420 హామీల అమలు ఎక్కడ ప్రజలను మోసం చేసి గెలిచిన దొంతి మాధవ రెడ్డి హామీల అమలుపైన నిన్ను ప్రజలు నిలదీస్తారు.మున్సిపాలిటీ ఎన్నికలలో గెలువలేమని హడావుడిగా జీవోలు తెస్తున్నారు .నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు మిమ్మలను నమ్మరు మీ కాంట్రాక్టు పనుల కోసమే కొత్త జీవో ల నాటకం.నా నర్సంపేట అభివృద్ధి జరగాలి నేను శాసన సభ్యుని ఉన్నప్పుడు నా కుటుంబంతో సహా ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిత్యం మీకు అందుబాటులో ఉండే మీ బిడ్డను మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసింది. 420 హామీలను చెప్పి పేద ప్రజలను మహిళలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది.ఈ రెండేళ్లలో నర్సంపేటకు ఏమొచ్చిందో ప్రజలు ఆలోచించాలి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది.ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకుడైనా కార్యకర్త అయినా మా బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదు.మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ కోసం నేను నిధులు తీసుకువస్తే పనులు చేయకుండా బిల్లులు ఎత్తుకున్న మాధవరెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూములకు రక్షణ లేదు, మున్సిపాలిటీలో గనుక కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రభుత్వ భూములను మాయమైపోతాయి.నర్సంపేట మున్సిపాలిటీలో మట్టి దందా, బెల్లందందా, భూ కబ్జాలు ,ఇంటి నెంబర్ల దందా నడుస్తున్నది.కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపాలిటీ అధికారులను వేధిస్తు,మున్సిపాలిటీ పైన పెత్తనం చేస్తున్నారు.మాదన్నపేట రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్, మాదన్నపేట మినీ ట్యాంక్ బండ్ డబుల్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ కు నిధులు తీసుకువచ్చిన రెండు సంవత్సరాలుగా పనులు జరగడం లేదు.ఏడు కోట్ల నిధులతో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆడిటోరియం నిర్మిస్తే ఇప్పటివరకు దానిని ప్రారంభించలేదూ అందులో కుక్కలు పంది కుక్కలు తిరిగే దుస్థితికి వచ్చింది రింగ్ రోడ్డు, కమ్యూనిటీ హాల్స్ ,జంక్షన్ల అబివృద్ధి,పార్క్, రోడ్ల వైడన్ కు సరిపడ నిధులు నిల్వ ఉన్నవి ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు సాగడం లేదు.పోలీసులు,రౌడీషీటర్లు, అధికారులు కలిసి నర్సంపేటలో దందాలు చేస్తున్నారు.టఫీడ్ కో ద్వారా నేను తెచ్చిన నిధులతోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంట్రాక్టర్ గా తన ఏజెన్సీ పేరుతో నర్సంపేట వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులు నడుస్తున్నవి,నిన్న దొంతి మాధవ రెడ్డి తీసుకొచ్చిన జీవో పనికిరాని జీవో కేవలం మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ లబ్ది పొందడం కోసం కొత్త నాటకం తెలిపారు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తీసుకువచ్చి నర్సంపేటలో మెగా గ్యాస్ ప్రతి ఇంటి ఇంటికి పైప్లైన్ ద్వారా పంపించడం జరిగింది..నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన ఎమ్మెల్యే 2 సంవత్సర కాలంలో తెచ్చిన నిధులు జీరో బిఆర్ఎస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యేగా తెచ్చిన అభివృద్ధి నిధులను పనులను ఆపివేసి టెండర్లను రద్దు చేసినారు.గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టర్ గా కొత్తగా టెండర్లు వేసి నేను తెచ్చిన నిధులనే అభివృద్ధి పనులుగా చూపిస్తున్నారు.(టీయుఎఫ్ఐడిసి)నుండి తెచ్చిన కుల సంఘ భవనాలకు నేను తీసుకువచ్చిన10 కోట్ల నిధుల పైన తప్పుడు ప్రచారం చేసి కోర్టుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు ఏ ముఖంతో ఆ నిధులతో మేము అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారు.మరో ఆరు కోట్లతో మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మంజురుచేస్తే ఎందుకు పూర్తి చేయడం లేదు...

నేను తెచ్చిన నిధులు దొంగ జీవోలు అని అన్నారు కదా మరిసర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించారు రానున్న మున్సిపల్ ఎన్నికలలో కూడా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు.నాయకులు ,కార్యకర్తలు సమన్వయంతో కలిసి విజయం కోసం కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంస్ చైర్మెన్,ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు,పట్టణ ప్రధాన కార్యదర్శి,బి ఆర్ ఎస్ టీ యు జిల్లా అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,నియోజకవర్గ నాయకులు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు, మహిళా నాయకులు,పట్టణ పార్టీ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ మాజీ అధ్యక్షులు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మద్ది మేడారంలో జాతర పనులకు శ్రీకారం



**నల్లబెల్లి, జనవరి 7( ప్రజా జ్యోతి):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మద్ది మేడారంలో రాబోయే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లలో భాగంగా అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టనున్న పనులను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ప్రారంభించారు.ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ నిర్మల, డి.ఈ దేవేందర్, ఏ.ఈ ప్రభావతి ఈ పనులకు భూమి పూజ చేశారు. జాతర సమయానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, తాగునీరు, పారిశుధ్యం ఇతర మౌలిక వసతుల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులను క్షేత్రస్థాయిలో ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దురుశెట్టి నాగరాజు, మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘు, ఉప సర్పంచ్ బైరి శోభన. ఎం.వి పల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విష్ణు, ముఖ్య నాయకులు కర్దూరి కట్టయ్య, చరణ్ సింగ్, చిరంజీవి, మహిపాల్, హరీష్, కృష్ణవేణి, నరసయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ప్రముఖ వ్యాపారి సాంబయ్య కన్నుమూత

## నివాళులర్పించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి, జనవరి 7(ప్రజాజ్యోతి):**
నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి జింకల సాంబయ్య (65) మృతి పట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్య మంగళవారం రాత్రి కన్నుమూశారు. బుధవారం నర్సంపేటలోని వారి నివాసానికి చేరుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి, సాంబయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.్యలను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సాంబయ్య మృతి కొండాపూర్ గ్రామానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ లు గూబ రాజు, వాసం కన్నయ్య. కొండ కుమార్, కొండ ఆనందం, బొమ్మిడి రాజిరెడ్డి, ఎస్కై.. ఆజాం, రాజబోయిన ఐలయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, తిరుపతి, దర్గయ్య, తదితరులు ఉన్నారు.

# జనరల్ రిజర్వేషన్ లో దళిత మహిళా విజయం

## - సన్మానించిన రాష్ట్ర అంబేద్కర్ సంఘం నాయకులు



**పర్వతగిరి, జనవరి 07 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలకేంద్రంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామంలోని13వ వార్డు జనరల్ రిజర్వేషన్ కాగా ఈ వార్డు కు దళిత మహిళా చిన్నపెల్లి విజయ పోటీ చేసి ఘన విజయ సాధించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,అంబేద్కర్ ఫెలోసిఫ్ రాష్ట్ర అవార్డు గ్రహిత జంగిలి బాబు వార్డు సభ్యురాలి స్వగృహం నందు శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జన్ను నర్సయ్య మాట్లాడుతూ రానున్న ప్రతి ఎన్నికలలో రిజర్వేషన్ కేటాయించిన సీట్లలో కాకుండా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు కూడా జనరల్ లో పోటీ చేయవలిసిన అవసరం ఉంది అని తెలిపారు. అంతే కాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఈ రిజర్వేషన్ హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ స్థానిక ఎన్నికల్లో గెలిచినా చిన్నపెల్లి విజయ ని ఆదర్శంగా తీసుకొని మహిళలు జనరల్ సీట్లలో పోటీ సుదీర్ఘ పరిపాలన అందించాలని తెలిపారు.

# స్ట్రోక్‌ను నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యం

**- 'గోల్డెన్ అవర్ణలో చికిత్సతో ప్రాణం కాపాడవచ్చు- మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ వైద్యులు**



**వరంగల్ సిటీ, జనవరి07(ప్రజాజ్యోతి):**
మెదడు సంబంధిత పక్షవాతం (స్ట్రోక్) అత్యంత ప్రమాదకరమైన వైద్య అత్యవసర పరిస్థితి అని, దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం లేదా శాశ్వత అంగవైకల్యం కలగవచ్చని వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు హెచ్చరించారు. స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే 'గోల్డెన్ అవర్ణలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడటంతో పాటు పూర్తి ఆరోగ్యానికి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. స్ట్రోక్ బాధితులకు వేగవంతమైన మరియు సమగ్ర వైద్యం అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్‌లో 24 గంటల అత్యవసర విభాగం, ప్రత్యేక న్యూరాలజీ బృందం, అధునాతన డయాగ్నస్టిక్ సదుపాయాలు అందుబాటులో ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని హంటర్ రోడ్ లో గల మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డా. ప్రియాంక, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ మాట్లాడుతూ "స్ట్రోక్ చికిత్సలో 'టైం ఈస్ బ్రెయిన్ణ అనే సూత్రం అత్యంత ముఖ్యమైనది. మెదడుకు రక్తప్రసరణ నిలిచిన ప్రతి నిమిషం లక్షలాది మెదడు కణాలు నశిస్తాయి. అందుకే లక్షణాలు ప్రారంభమైన తొలి 4.5 గంటల 'గోల్డెన్ అవర్ణలో ఆసుపత్రికి చేర్చడం అత్యవసరం అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక థ్రోంబోలిసిస్ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను కరిగించి, శాశ్వత అంగవైకల్యం రాకుండా రోగిని రక్షంచగలుగుతున్నాం" అని తెలిపారు. డా. దినేష్, కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ మాట్లాడుతూ "అకస్మాత్తుగా ముఖం ఒకవైపు వంగిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం, చూపు మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎమర్జెన్సీ విభాగానికి రావాలి. మెడికవర్ హాస్పిటల్స్‌లో 24గంటలు సీటీ, ఏంఆర్ఐ స్కానింగ్ సదుపాయాలు, ప్రత్యేక స్ట్రోక్ ఐసీయూ ఉండటం వల్ల వేగవంతమైన నిర్ధారణతో తక్షణ చికిత్స అందించడం సాధ్యమవుతోంది" అని తెలిపారు. స్ట్రోక్ లు రకరకాలు ఉంటాయని అందులో ఇస్కెమిక్ స్ట్రోక్: రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడటం వల్ల మెదడుకు రక్తప్రసరణ తగ్గిపోవడం. హెమరాజిక్ స్ట్రోక్: అధిక రక్తపోటు కారణంగా మెదడులోని రక్తనాళం చిట్లి రక్తస్రావం జరగడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ముందస్తు జాగ్రత్తలుగా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) నియంత్రణలో ఉంచుకోవడంధూమ పానం, మద్యపానానికి దూరంగా ఉండటంక్రమం తప్పకుండా వ్యాయామం చేయడంఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రియాంక (న్యూరాలజిస్ట్), డా. దీపక్ (క్రిటికల్ కేర్), డా. దినేష్ (ఎమర్జెన్సీ మెడిసిన్), డా. శుశాంత్ (రేడియాలజిస్ట్), డా. అనిత డి ఎం ఎస్ పాల్గొని, స్ట్రోక్ చికిత్సలో మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై వివరించారు.

# "ఏటూరునాగారంలో తెలంగాణా రాష్ట్ర స్థాయి క్రీడా పండగ"





**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :**
ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని కోమరం భీమ్ క్రీడా మైదానంలో ఐ. టీ. డి. ఏ ఏటూరునాగారం ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రా ఐఏఎస్ నేతృత్వంలో బుధవారం ఉదయం రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంబొత్సవం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలంగాణా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి. అనసూర్య (సీతక్క) హాజరై జాతీయ పతాకం .క్రీడా పతాకాన్ని క్రీడా జ్యోతులను వెలిగించి క్రీడాలను ప్రారంభించారు అనంతరం 6 జోనుల క్రీడాకారులు జోనల్ క్రీడా దుస్తులలో అతిధులకు క్రీడా వందనం తెలిపారు సీతక్క మాట్లాడుతూ కొమరం భీమ్ స్ఫూర్తి తో క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి అన్నారు సూదురా ప్రాంతాలనుంచి వచ్చిన క్రీడా కారులు అందరు స్నేహపూర్వకంగా ఆడాలిచదువుతో పాటు క్రీడల్లో మన ట్రైబల్ విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ట్రైబల్ విద్యతో పాటు క్రీడల్లో రాణించడానికి తగిన ప్రోత్సహం వ్యాయామ ఉపాధ్యాయులు ఐ. టీ. డి. ఏ పాలన అధికారులు కృషి చేయాలని దానికి కావాల్సిన సహకారం ఒక ట్రైబల్ బిడ్డగా నానుండి తప్పకుండ ఉంటుందని విద్యార్థులు ఆరోగ్యాంగా మానసికంగా దృడంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ముఖ్యమని చిన్నతనంనుండే విద్యార్థులు సేవా బావం కలిగి ఉండాలని పాఠశాలలోని తన బాల్యన్ని గుర్తుచేసుకున్నారు.అనంతరం ప్రాజెక్టు అధికారి చిత్రమిశ్రా గారు 600మీటర్లు 14సంవత్సరాల పరుగు పందాన్ని ప్రారంభించారు ఇందులో మొదటి బహుమతి చరణ్ జోన్ - 2,రెండవ బహుమతి =. సోను 1జోన్, ౹ా. ధీరజ్ జోన్- 1 తృతీయ బహుమతి పొందారు ఈ క్రీడాల నిర్వహణలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, ఏటి డి ఓ, ఏసీ ఎంవో పీజీ హెడ్మాస్టర్ క్రీడా నిర్వహణలో పాలు పంచుకున్నారు ఈ పోటీలలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, టెన్నికైట్, అతలిటిక్స్, అర్చరీ, రన్నింగ్, వివిధ విభాగాలు 14,17సంవత్సరాల విభాగంలో బాల, బాలిక విద్యార్థులు 6 జోన్ ల నుండి 1500మంది విద్యార్థులు 200మంది వ్యాయమ ఉపాధ్యాయులు, 15 మంది స్పోర్ట్స్ అధికారులు, ప్రతి క్రీడా కన్వీనర్లు,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.





# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయాలి

**- తూర్పు బిజెపి నాయకుడు కందిమల్ల మహేష్**



**వరంగల్ సిటీ, జనవరి 07(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు గురువారం వరంగల్ పర్యటన నేపథ్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ తూర్పు నియోజకవర్గం నాయకులు కందిమల్ల మహేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను విజయవంతానికి చేయవలసిన కార్యక్రమాలు మరియు జన సమీకరణ గురించి కందిమల్ల మహేష్ శ్రేణులకు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు అంకాల జనార్దన్, ఇనుముల అరుణ్, మోహనాచారి, చంద్రమోహన్, పోలేపక జనార్దన్, కర్నె రవీందర్, బక్కి రంజిత్, ప్రధాన కార్యదర్శులు కర్నె వాసుదేవ్, గోళ్ల రాజ్ కుమార్, స్వర్ణజా, అరె కార్తీక్, దూడ పరమేష్, శేర్ల అనిల్ కుమార్, కర్నె వరుణ్, యాంశెట్టి రంజిత్, గోపి, హస్తిక్, కార్తీక్, రాము, నరేష్ మరియు 37, 38, 41, 42 డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు

**ఏటూరునాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :**
ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, అభివృద్ధిలో ఏటూరునాగారం గ్రామ పంచాయతీని ఆదర్శంగా సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు నిలుపుతున్నారు.గ్రామంలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన వీరు, సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని వివిధ వార్డులలో మొరాయించిన, పాడైపోయిన హ్యాండ్ పంపులను (చేతి పంపులను) వెంటనే గుర్తించి, వాటికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు.క్షేత్రస్థాయి పర్యవేక్షణ స్వయంగా వార్డుల్లో పర్యటించి ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందో తెలుసుకుని, సాంకేతిక సిబ్బందితో పంపులను బాగు చేయించారు.నీటి ఎద్దడికి చెక్:పంపులు మళ్లీ పనిచేయడంతో ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రజల దాహార్తి తీరింది.నాయకత్వ పటిమ ఏ సమస్య వచ్చినా అధికారులు మరియు ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం పాటిస్తూ, పరిష్కారం దిశగా అడుగులు వేయడంలో శ్రీలత-లక్ష్మణ్ బాబు ఎప్పుడూ ముందుంటారు.ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి, నిరంతరం గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తున్న ఈ జంట నాయకత్వం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల సంక్షమమే మా ధ్యేయం.. ఏటూరునాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం" అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



# వార్డు 10 వార్డు మహిళలు ఖాళీ బిందెలతో నిరసన

**- బోరింగులు రిపేరు చేయమని ఆరు నెలలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు..**

**సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్**



**నర్సంపేట జనవరి 7 (ప్రజా జ్యోతి :** నర్సంపేట పట్టణంలోనీ 9వ వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అన్నారు 9 వార్డు,10 వార్డులో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది , ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ 9 వార్డు 10 వార్డు ప్రాంతాల్లో 5 రోజులుగా నల్లాలు రాకపోవడంతో ప్రజలు ఇబ్బంది ఎదుర్కోవడం జరుగుతుంది అని అన్నారు, ప్రజలు మోహం, స్నానం చేయడానికి కూడా నీళ్లు లేనటువంటి పరిస్థితి ఉందన్నారు, 10 వార్డు 9 వార్డు లో 3 బోరింగ్ లు ఉన్నాయి ఇందులో 2 బోరింగ్ లు పాడైపోయయి ఈ విషయం 5 నెలల నుండి మున్సిపాలిటీ అధికారులకు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్నరని ఈరోజు వరకు కూడా వాటిని రిపేర్ చేసిన పరిస్థితి లేదన్నారు, ఐదు రోజుల నుండి నీళ్లు రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతుంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సినటువంటి మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు,పైపులైన్లు పగిలి నల్లాలు రావడంలేదని చెప్తున్నా మున్సిపాలిటీ అధికారులు, ట్యాంకర్లతో నైనా మంచినీటి సౌకర్యాలు ప్రజలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు, ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి రేపటి లోపు నల్లాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరిపడా చేయాలని, పాడైపోయిన బోరింగ్ లను బాగు చేయాలని లేకపోతే, వార్డు ప్రజలను ఐక్యం చేసి మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు,ఇప్ప సతీశ్,తెలకపల్లి లక్ష్మ నారాయణ,వార్డ్ ప్రజలు, కొలువుల రజిత,ఇప్ప రజిత, ఎడ్ల మణెమ్మ,సుమిత్ర, కీర్తన, పుట్ట భూలక్ష్మ, భూమిక,వనిత, జహీరాబేగం తదితరులు పాల్గొన్నారులి

# చొక్కం రాజుని పరామర్శించి పండ్లు, అందజేసిన

**కాంగ్రెస్ నాయకులు..**



**ఎల్కతుర్తి జనవరి 07( ప్రజా జ్యోతి ):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో అనాధగా రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న చొక్కం రాజు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. కొద్ది రోజుల కిందట ఇంటిలో కాలుజారి పడడంతో కాలు విరిగి బాధపడుతున్న క్రమంలో ఈవిషయం తెలుసుకొని అతనికి పండ్లు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ వారితో పాటుగా కాంగ్రెస్ నాయకులు కలిసి రాజు ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చికిత్సకు అవసరమయ్యే ఖర్చులు కూడా త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్, జనగాని ప్రవీణ్ గౌడ్, పెరుగు మధు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన అధికారులు**

**ఎస్సారెస్పీ డి ఈ కిరణ్**



**రాయపర్తి, జనవరి 7 ప్రజా జ్యోతి:** రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎస్ ఆర్ ఎస్ పి డ డి ఈ కిరణ్ కుమార్ అన్నారు.బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,మైలారం గ్రామం లోనీ మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి రైతుల పంట పొలాలకు సాగునీటిని ప్రజా ప్రతినిధులతో కలిసి విడుదల చేసినారు. ఏ ఈ బాలరాజు,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రేడ్డి,బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్ గ్రామ సర్పంచ్ చిర్ర వేణు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ రంగానికి నిరంధించేందుకు రిజర్వాయర్ నుండి వార బంధిలో భాగంగా 7వతేది నుండి 14 వ తేదీ వరకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని,రైతులు అధికారులకు సహకరించి సాగునీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు రైతులు రైతు సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన కొమురయ్య కుటుంబానికి పరామర్శ

**ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జనవరి 7 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని దేవేందర్ తండ్రి బోయిని కొమురయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, బాధ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలోనీ అమ్మవార్లకు ప్రత్యేక మొక్కులు చెల్లింపు

**బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద్ రావు**

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ**



**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క,సారక్క తల్లులను ప్రత్యేక దర్శనం చేసుకొని మొక్కలను అప్పచెప్పడం జరిగింది..అలాగే మేడారంలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేలా చూడాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ . డి.ఎస్.పి. రవీందర్ ని కోరడం జరిగింది.మేడారం జాతర సాంప్రదాయం ఉట్టి పడేలా ఇక్కడి కట్టడాల నిర్మాణం ఉందని తెలిపారు. మేడారం జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల సౌకర్యార్థం మినీ వాటర్ ట్యాంక్ లు,పబ్లిక్ టాయిలెట్స్ అధికంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోనల్ ఇంచార్జి వైనాల కార్తీక్, ములుగు జిల్లా నాయకులు పసులది ముకేష్,కోయిల అజయ్,కాకి వేణు,కలువల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ ఈసం జనార్దన్**



**ఏటూర్ నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి :**మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిటమట రఘు ఆధ్వర్యంలో, సర్పంచ్ ఈసం జనార్దన్ అధ్యక్షతన, ఆరాధ్య హాస్పిటల్ వారి సహకారం తో.ఏటూరునాగారం మండలం,గుర్రంపేట గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ను మండల కాంగ్రెస్ నాయకులు. ప్రారంభించారు.ఉచిత హెల్త్ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలినీ కోరారు.

# శ్రీ భద్రకాళి దేవస్థానంలో అభివృద్ధి పనుల పరిశీలన

## అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**హనుమకొండ జనవరి 07 (ప్రజా జ్యోతి):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం సాయంకాలం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయంలో నిర్మాణంలో ఉన్న మాడవీధుల అభివృద్ధి పురోగతిని పరిశీలించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ ఈవో సునీత ధర్మకర్తలు అర్చకులు, వేద మంత్రాలు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంపీ కడియం కావ్య నగర మేయర్ గుండు సుధారాణి హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, సత్య శారద దేవి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కూడా అధికారులు అజిత్ రెడ్డి భీమ్రావు మరియు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దొంతి మాధవరెడ్డి _ ఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, డిసిపి శుభం ప్రకాష్ ఐపిఎస్ మనీషా ఐపీఎస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు పూజానంతరం ఆలయ మహా మండపంలో మహాదాసీరత మహాదాశివచనం నిర్వహించి శేష వస్త్రాలు బహూకరించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్,మయూరి రామేశ్వరరావు, గాండ్ల స్రవంతి,జారతి వెంకటేశ్వర్లు తది తరులున్నారు. శ్రీనివాస్ రెడ్డి దేవాలయంలో నిర్మాణంలో ఉన్న మాడవీధుల అభివృద్ధి పురోగతిని పరిశీలించి అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి ఆలయ ఈవో సునీత ధర్మకర్తలు అర్చకులు, వేద స్వస్తి మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస రెడ్డి

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంపీ కడియం కావ్య నగర మేయర్ గుండు సుధారాణి హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు స్నేహ శబరిష్, సత్య శారద దేవి, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కూడా అధికారులు అజిత్ రెడ్డి భీమ్రావు మరియు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి దొంతి మాధవరెడ్డి _ ఆర్ నాగరాజు ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, డిసిపి శుభం ప్రకాష్ ఐపిఎస్ మనీషా ఐపీఎస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు పూజానంతరం ఆలయ మహా మండపంలో మహాదాసీరత మహాదాశివచనం నిర్వహించి శేష వస్త్రాలు బహూకరించి అమ్మవారి ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్,మయూరి రామేశ్వరరావు, గాండ్ల స్రవంతి,జారతి వెంకటేశ్వర్లు తది తరులున్నారు.



# కార్మిక రైతు శ్రమజీవుల హక్కుల కొరకు మార్క్సిజం ఆయుధంగా సోషలిజం

## భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిమద్దెల ఎల్లేష్



**హనుమకొండ జనవరి 07(ప్రజాజ్యోతి):** ప్రపంచ మానవాళి ని శ్రమ దోపిడీ నుండి విముక్తి కల్పించాలని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఏర్పాటు చేసి 200 దేశాలలో కార్మిక వర్గ కమ్యూనిస్టు పార్టీలు ఏర్పాటు చేసి చైనా, క్యూబా,వియత్నాం లాటిన్ అమెరికా, యూరప్ అనేక దేశాలలో రెడ్ ఫ్లాగ్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి రైతు కార్మిక శ్రేయో రాజ్యాలను నేటికీ కొనసాగిస్తున్నది కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేనని నేదునూరి జ్యోతి తెలిపారు బుధవారం రోజున ధర్మసాగర్ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ కమ్యూనిస్టు నాయకులు చాడ పుష్పమాల, బట్టు మల్లయ్య, కర్ర రాజిరెడ్డి నారాయణ గిరి గ్రామం లొ వక్కల ధర్మా రెడ్డి వసంత లను శాలువాలతో సన్మానించి అనంతరం నేదునూరి జ్యోతి మాట్లాడుతూ ఇండియాలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రైతు కార్మిక శ్రమజీవుల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడినారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని సెక్యులరిజాన్ని భారత రాజ్యాంగాన్ని పరి రక్షంచుకుంటూ సోషలిజం నిర్మాణం కోసం సిపిఐ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. మోడీ ఫాసిస్ట్ విధానాలతో ప్రశ్నిస్తే నక్సలైట్ అని ఎదిరిస్తే తీవ్రవాదని అప్రకటితో ఎమర్జెన్సీ కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తినారు ఈనెల 18న ఖమ్మం లో సిపిఐ శత వార్షికోత్సవ ఉత్సవాల ముగింపు సభలో 45 దేశాల ప్రతినిధులు వామ పక్ష పార్టీల నాయకులు లౌకిక పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొనబోతున్నారని ఈ సభకు లక్షలాది మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి మునిగాల బిక్షపతి ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టె వెంకటేష్ వల్లపు సారాయ్య, సింగాపురం కొమురయ్య, బండి రత్తమ్మ కొట్టె లింగయ్య గొట్టేముక్కుల చంద్రయ్య అప్పల చంద్రమౌళి కర్ర రాజిరెడ్డి వక్కల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ గ్రామ పర్యావరణ పరిరక్షణ కోసం వార్డు మెంబర్ల ముందడుగు

## క్రషర్ అనుమతులకు ఎన్ఓసి ఇవ్వొద్దంటూ డిప్యూటీ తహాశీల్దార్‌కు అభ్యంతర పత్రం అందజేత




**ధర్మసాగర్, జనవరి 07(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ గ్రామంలో ఇప్పటికే ఉన్న క్రషర్‌ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మరిన్ని క్రషర్‌లకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ వార్డు మెంబర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు క్రషర్ అనుమతులకు ఎన్ఓసి ఇవ్వకూడదని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్‌కు అభ్యంతర పత్రాన్ని సమర్పించారు.గ్రామ పరిధిలో పనిచేస్తున్న క్రషర్‌ల వల్ల దుమ్ము ధూళి, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, వ్యవసాయ భూములు నష్టపోతున్నాయని వార్డు మెంబర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని, క్రషర్ నిర్వాహకులు చేస్తున్న బ్లాస్టింగ్ ల వల్ల కోతులు అక్కడ ఉండలేక ఇండ్లలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఇప్పటికే గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో కొత్త క్రషర్‌కు సంబంధించిన ఎన్ఓసి నోటీసు వెలువడటంతో గ్రామ ప్రజల్లో భయం నెలకొందని, భవిష్యత్తులో పర్యావరణానికి మరింత హాని కలిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ధర్మసాగర్ గ్రామాన్ని కాలుష్యరహితంగా, నివసించదగిన ప్రాంతంగా నిలుపుకోవాలంటే క్రషర్ అనుమతులను పూర్తిగా నిలిపివేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ప్రజల అభిప్రాయాలను, వార్డు మెంబర్ల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని క్రషర్‌లకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులమైన మ్యాకలసాంబరాజు, కొట్టె భాను చందర్, బెల్లం ప్రేమ్ కుమార్, చిలుక ప్రతిభ, జాలిగపు కళ్యాణి, బొడ్డు రఘు ప్రసాద్ పాల్గొన్నారు.

# అనంతసాగర్ శివారులో గుర్తు తెలియని మృతదేహం

**హసన్‌పర్తి, జనవరి-07(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శివారులో వట్టే వెంకట రమణ రెడ్డి కౌలుకు చేసిన పొలంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. మృతుడు నలుపు రంగు ముఖాకృతి కలిగి ఉన్నాడు. వయస్సు సుమారు నలభై నుంచి నలభై అయిదు సంవత్సరాల మధ్య ఉండవచ్చని అంచనా. ఎడమవైపు ఛాతిపై పుట్టుమచ్చ ఉంది. నలుపుతెలుపు రంగు జుట్టు, గడ్డం, మీసాలు ఉన్నాయి. ఎరుపు, నలుపు, తెలుపు రంగుల గళ్ల అంగీ ధరించి ఉన్నాడు. నశం రంగు ప్యాంటు ధరించాడు. కుడిచేతికి ఎరుపు రంగు చిన్న పూసల దండ, ఎడమచేతికి నలుపు దారం ఉంది.ప్రాథమిక విచారణలో గ్రామస్తుల సమాచారం మేరకు, మృతుడు మతిస్థిమితం సరిగా లేక నిన్న ఉదయం అనంతసాగర్ గ్రామంలో తిరుగుతూ కొందరికి కనిపించినట్లు తెలిపారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ కు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ 8712685015,8712685097



# శబరికి పయనమైన అయ్యప్ప స్వాములు



ఖానాపురం, జనవరి 07: (ప్రజా జ్యోతి)
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రామాలయంలో అయ్యప్ప స్వాముల దీక్ష లో భాగంగా ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ , ఉపసర్పంచ్ ఉప్పు రాజు, మాజీ సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య లు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. రామాలయ అర్చకుడు శివప్రసాద్ శాస్త్రీ మంత్రోచ్చారణతో పూజలు నిర్వహించారు. ఖానాపురం నుండి వంద మంది మహిళలు పాల్గొని పూజను విజయవంతం చేశారు. అయ్యప్ప స్వాములు శబరికి పయనం అవ్వడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు తూడికోటి, పొనుగోటి యుగంధర్, పోలోజు రమేష్, తౌడోజు రాము, చేరాల కనుక చారి, మహేందర్, యుగంధర్ , వంచ శ్రీను, దేవులపల్లి రామకృష్ణ, తూడి కుమార్, సంక్రాంతి సురేష్, దేవినేని శ్రీను , కుందన పెల్లి సుధాకర్, ఉప్పు కిరణ్, అవుడోజు గౌతమ్, తరాల శ్రీను, ఉప్పు చంద్రయ్య మహిళలు పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఏ.ఎల్.ఎం.ఎస్.సి సమావేశం



కొడకండ్ల, జనవరి 07 (ప్రజాజ్యోతి) :
మండలంలోని లక్ష్మక్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఏ.ఎల్.ఎం.ఎస్.సి కమిటీసమావేశం నిర్వహించడం జరిగింది. గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలని వారికి సూచించారు. అంగన్వాడి కేంద్రంలో కరెంటు సమస్య ఉన్నదని కమిటి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుషరాములు, ఉప సర్పంచ్ రెహమాన్, ఎం.ఎల్.హెచ్.పి. రేవతి, పాఠశాల హెడ్మాస్టర్ రమేష్, అంగన్వాడి టీచర్లు ఉపేంద్ర, వినోద, ఆశ వర్కర్ విజయలక్ష్మి, ఆయాలు మైసమ్మ, రేణుక, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పీఎం శ్రీ బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ఎల్లారెడ్డిపేట జనవరి 7 (ప్రజా జ్యోతి ):
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సైన్స్ ప్రదర్శనలో పీఎం శ్రీ రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకున్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ,జూనియర్ విభాగాలకు చెందిన విద్యార్థులు వినూత్నమైన వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకట్టుకున్నారు. సీనియర్స్ విభాగం నుంచి పదవ తరగతి విద్యార్థి ప్రవంతేజ రూపొందించిన పాడి సీడ్ మిల్లింగ్ సపరేట్ మిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఈ నమూనా ను ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ గాజర్ల రమేష్ పరిశీలించి ఇది రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటూ విద్యార్థిని అభినందించారు. అలాగే ఈ ప్రాజెక్టుకు మార్గ నిర్దేశం చేసిన సైన్సు ఉపాధ్యాయుడు నాయిని భాస్కర్ రెడ్డిని కూడా ప్రత్యేకంగా ప్రసంశించారు. జూనియర్ విభాగం నుంచి ఎంఎవ అయాన్ రూపొందించిన సేవ్ వాటర్ ప్రాజెక్టును కూడా న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది నీటి సంరక్షణపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును మంచి స్పందన లభించింది . ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్లమెంట్ సభ్యులు సురేష్ సెట్కార్ తదితరులు ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# ఆత్మకూరు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇనగాల కు గజమాలతో సన్మానం



ఆత్మకూరు, జనవరి 07 (ప్రజాజ్యోతి):
ఆత్మకూరు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇనగాల కు గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. నూతనంగా డిసిసి అధ్యక్షులుగా నియమితులైనటువంటి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి బుధవారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో బాధ్యతలు స్వీకరించగా యూత్ కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో 100 మంది యువజన కాంగ్రెస్ నాయకులు గజమాలతో సన్మానించారు. అనంతరం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, దామెర మండల అధ్యక్షుడు నల్ల సుధాకర్, ఆత్మకూరు అధ్యక్షుడు తనువుల సందీప్, సంగెం అధ్యక్షుడు రమేష్ నాయక్, నడికూడా అధ్యక్షుడు కుమారస్వామి, పిట్టల రాజ్ కుమార్, ప్రవీణ్, శ్రవణ్, మురళి తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



శాయంపేట జనవరి 7 ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో అతి పురాతనమైన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో మాల ధరించి 41 రోజుల పాటు కఠిన నియమాలు ఆచరిస్తూ అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములు బుధవారం దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల బిక్షపతి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రలకు బయలుదేరారు. గురుస్వామి గోపాలకృష్ణ శర్మ స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష తో భజనలు చేస్తూ అయ్యప్ప మాల విశిష్టత తెలియజేస్తూ స్వాములకు ఇరుముడి కట్టిన అనంతరం స్వాములకు గొట్టుముక్కల రామ్మూర్తి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల రమేష్, సామల నాగరాజు, వనం విశాల్, సామల రవీందర్, వనం దేవరాజు, వినుకొండ రాజ్ కుమార్, భాషని బాలకృష్ణ, కుమారస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





హనుమకొండ జనవరి 07 (ప్రజా జ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై బుధవారం హనుమకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారఉపౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే గృహాలు, భూభారతి, యూరియా సరఫరా, ధాన్య సేకరణ, ఎయిర్‌పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి మాడవీధుల అభివృద్ధి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర కీలక అంశాలపై అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరే పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన ఎరువులు, ధాన్య సేకరణ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలోముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోక్‌సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కే.ఆర్. నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి,రాష్ట్ర హౌసింగ్ పీడీ వి.పి. గౌతం,ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయి,సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్య అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం జరిగిందని అధికారులు తెలిపారు.

# రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 7 .** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొర్లవీడులో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఫర్నిచర్ ప్రారంభోత్సవ కార్యక్రమము పాఠశాల ఎవి అనిత గారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేందర్ గారు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందిస్తున్నారని ఇప్పటికే వివిధ పాఠశాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు ,సైన్స్ లాబరేటరీ మెటీరియల్ , స్పోర్ట్స్ మెటీరియల్ మరియు ఫర్నిచర్ అందించి ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి కృషి చేస్తూ పరోక్షంగా విద్యార్థుల ప్రగతికి సహకార అందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవల అభినందనీయమని వారి సేవలు మరిన్ని పాఠశాలలకు విస్తరించాలని దానికి సంబంధించిన పరిపాలన అనుమతులు ఇవ్వడంలో సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రిసోర్స్ మొబిలైజేషన్ డైరెక్టర్ శ్రీమతి లీల సుజిత్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని , కాబట్టి ఎంపిక చేసిన పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి తోడ్పడే విధంగా తాము గొర్లవీడు ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ అందించామని , భవిష్యత్తులో దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వస్తున్న విద్యార్థుల కోసం సైకిళ్లు అందజేస్తామని తెలియజేస్తూ, రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని తద్వారా తమ కుటుంబానికి మంచి పేరు తేవాలని అలాగే చదువుకున్న పాఠశాలకు మరియు తమ చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఎదగాలని తెలియజేశారు. ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాల కు ఆకర్షితులు కాకుండా పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన చేయాలని తద్వారా పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అందుకోసం తాను సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మందల లావణ్య గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మిగిలిన పోయిన పనులను అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ పింగిలి విజయపాల్ రెడ్డి సీఎం ఓ రమేష్ ఆర్డిటి రీజినల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం , రుచి , ఉప సర్పంచ్ రాజ్పాల్ వార్డు మెంబర్లు రవీందర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు సుభాకర్ రెడ్డి ,వంశీ ,కుమారస్వామి, శంకర్రావు , వాసుదేవ్ , నవనీత్ మాలతి , రియాజ్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గణపురంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07:** నేడు గురువారం గణపురం మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో సీఎం కప్ క్రీడలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ ఆటల పోటీల ర్యాలీని ప్రారంభించనున్నట్లు రాజేందర్ తెలిపారు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుకాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టిపిపి సిఇ శ్రీ ప్రకాష్ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ ఉద్యోగులు




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07 :** కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ డివిజనల్ ఇంజనీర్ సందిపాటి భాస్కర్ సీనియర్ మిస్త్ మోతే తిరుపతి ల ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగధ శ్రీ ప్రకాష్, అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లను విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ తాడూరి రఘుపతి లను వారి కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి చీఫ్ ఇంజనీర్ సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడం జరిగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిపి మాదిగ ఉద్యోగులు చీఫ్ మిస్త్. నాగయ్య, పి. శేఖర్ ఎ.ఇ. ప్రవీణ్ ఎ.ఇ. గోపి ఎ.ఇ. కొడెపాక రత్నాకర్, చిలువేరు మల్లయ్య, బొమ్మకంటి రాజేందర్, అల్లూరి శ్రీనివాస్, బిరెల్లి రాజు, బొచ్చు శంకర్, రమేష్, విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు కార్మికులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కి సన్మానం

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 7,** మండల కేంద్రంలోని 4,5వ అంగన్వాడి కేంద్రంలో భాగ్యలక్ష్మి, జ్యోతి టీచర్స్ ఏర్పాటుచేసిన ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, నాలుగవ వార్డు మెంబర్ తౌటమ్ నవీన్ లకు స్వాగతం పలుకుతూ శాలువాలతో సత్కరించారు.



అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి జయప్రద సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు భోజనం పెట్టడం పిల్లల బరువులు తగ్గించడం పోషణ లోపం గుర్తించడం బాలామృతం ఎగ్స్ పంపిణీ చేయడం, కిశోర బాలికలకు పల్లి పట్టీలు ఇవ్వడం బాల్యవివాహాలను నివారణ, దత్తత,అనాథ బాలికలను గుర్తించి హాస్టల్లో చేర్పించడం వంటి పలు అంశాలను వివరించారు. సర్పంచ్ ఉప సర్పంచ్లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి బాలామృతం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

# కన్నాయిగుడెం

### నిషేధిత ఆటలు నిర్వహిస్తే కఠినకఠిన చర్యలు

### జూదం కోడి పందాలు గుట్కాలు, గుడుంబా పై ఉక్కుపాదం

### కన్నాయగుడెం ఎస్సై ఇనిగాల వెంకటేశ్



**కన్నాయిగుడెం జనవరి 07 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో, ఏ గ్రామంలో అయినా కోడిపందాలు, జూదం ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు. తుపాకుల గూడెం బ్యారేజీ వద్ద తనిఖీలు చేసారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రోజుల్లో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్ఐ సూచించారు. కోడిపందాలు జూదం, డ్రగ్స్, గుట్కాలు లాంటి ఇలా ఏ వ్యసనమైన ప్రజల జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు .అసాంఘిక కార్యాకలాపల్లో పాల్గొనేవారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షంచబోమన్నారు.పందేలలో జూదరులు,కోడికత్తుల తయారీ దారులు,జూద నిర్వాహకులపై ఇప్పటికే జిల్లాలో బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు.జూద నిర్వహకులపై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారన్నారు.ఇకపై ఉపేక్షంచేది లేదని వారిపై గట్టి నిఘా ఉంచి,పందాలు కాసి డబ్బును నష్టపోవడం వలన కుటుంబాల్లో పండుగ వేళ ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు.పందేలలో ఎవరైన భూములు, స్థలాలు ఇచ్చిన యాజమానులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కన్నాయిగూడెం ఎస్సై ఇనిగాల వెంకటేష్ హెచ్చరించినారు,

# విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07:** గురువారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 33 కే వి పెద్దాపూర్ ఫీడర్ లో చెట్లు కొట్టడం జరుగుతోంది కావున గణపురం మండలం కొండాపూర్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.